ప్రభుత్వ విద్యార్థులకు ప్రతిభా ఉపకార వేతనాలు

సత్తుపల్లి: ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైన విద్యార్థులు

మధిర/ కొణిజర్ల/ సత్తుపల్లి, జూన్ 14: మధిర మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న ఆరుగురు విద్యార్థులు నేషనల్ మీన్స్ అండ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్)నకు ఎంపికయ్యారు. వీరిలో ఎస్‌కే సనా, ఎస్.మనోశ్రీస్టాలిన, పీ.ప్రవల్లిక, ఎస్.రేణుక, డీ.తారాచంద్రిక, ఎస్.శైలజ ఉన్నారు. కాగా, ఈ విద్యార్థులను ఎంఈవో వై.ప్రభాకర్, ప్రధానోపాధ్యాయుడు మువ్వా వెంకటేశ్వరరావు అభినందించారు.

కొణిజర్ల, సత్తుపల్లిల్లో.. కొణిజర్ల మండలం సింగరాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గూదె స్వరాజ్, ఆవుల శ్రీజ కూడా ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికయ్యారు. వీరికి నాలుగేళ్లపాటు ఏడాదికి రూ.12 వేల చొప్పున కేంద్ర ప్రభుత్వ ఉపకార వేతనం లభిస్తుంది. అలాగే, సత్తుపల్లి మండలం తుంబూరు పాఠశాలలోని 9 మంది విద్యార్థులు ఎంపికయ్యారు.

జాతీయ రగ్బీ పోటీలకు కస్తూర్బా విద్యార్థిని ఎంపిక

ఎంపికైన అభినయతో పాఠశాల టీచర్లు

ముదిగొండ, జూన్ 14: జాతీయస్థాయి రగ్బీ పోటీలకు కస్తూర్బా పాఠశాల విద్యార్థిని ఎంపికైంది. మండలంలోని న్యూ లక్ష్మీపురం కస్తూర్బా పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న చల్లగొండ అభినయ.. రగ్బీ క్రీడలో ప్రతిభ కనబరుస్తోంది. పాఠశాల పీఈటీ శిక్షణలో మరింత నైపుణ్యం సాధించింది. జిల్లాస్థాయిలో మెరుగైన ప్రదర్శనతో చాటి రాష్ట్ర జట్టుకు ఎంపికైంది. ఈ నెల 11, 12 తేదీల్లో జరిగిన పోటీల్లో తెలంగాణ నుంచి అండర్ 18 జాతీయస్థాయి జట్టుకు ఎంపికైంది. ఈ నెల 19, 20 తేదీల్లో పూణెలో జరిగే పోటీల్లో ఆమె రగ్బీ ఆడనుంది. జాతీయ స్థాయి జట్టుకు ఎంపికైన అభినయను పలువురు ప్రముఖులు అభినందించారు.

నేడు 'పేట'లో పామాయిల్ రైతుల రాష్ట్ర సదస్సు

వైరా టౌన్, జూన్14: పామాయిల్ రైతుల రాష్ట్ర సదస్సు శనివారం అశ్వారావుపేటలో జరుగుతుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, పామాయిల్ సాగు రైతులు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు చింతనిప్పు చలపతిరావు తెలిపారు. వైరాలోని బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో మల్లెంపాటి రామారావు అధ్యక్షతన శుక్రవారం జరిగిన రైతు సంఘం విస్తృత సమావేశంలో వారు మాట్లాడారు. నాయకులు వనమా చిన్న సత్యనారాయణ, సంక్రాంతి పురుషోత్తం, వడ్లమూడి మధు, పాసంగులపాటి చలపతిరావు, మాడపాటి మల్లికార్జున్, హరి వెంకటేశ్వరరావు, బెజవాడ వీరభద్రం పాల్గొన్నారు.

'అన్ని దానాలకన్నా రక్తదానం ఎంతో గొప్పది'

రక్తదానాన్ని పరిశీలిస్తున్న ప్రభుత్వాసుపత్రి వైద్యులు

తిరుమలాయపాలెం, జూన్ 14: అన్ని దానాల కన్నా రక్తదానం ఎంతో గొప్పదని తిరుమలాయపాలెం వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ కృపాఉషశ్రీ పేర్కొన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా శ్రీశ్రీ కవితమ్మ పౌండేషన్ ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించి ప్రసంగించారు. రక్తదానం చేయడం వల్ల ఎంతోమంది రోగులు, క్షతగాత్రులు తమప్రాణాలను దక్కించుకోగలుగుతున్నారని అన్నారు. కాగా, ఈ శిబిరంలో 23 మంది యువకులు రక్తదానం చేశారు. వైద్యులు బొల్లికొండ శ్రీనివాసరావు, నాగేశ్వరావు, సురేశ్, కవిత, కృష్ణ, తులసీదాస్, జార్జీ ఫెర్నాండేజ్ పాల్గొన్నారు.

మహిళ మెడలోని గొలుసు చోరీ

మామిళ్లగూడెం, జూన్ 14: మహిళ మెడలోని బంగారపు గొలుసును దుండగుడు లాక్కుని పరారయ్యాడు. బాధితురాలు, టూ టౌన్ పోలీసుల కథనం ప్రకారం.. రోటరీ నగర్‌లో కిరాణా దుకాణం నిర్వహిస్తున్న లక్ష్మి వద్దకు ఓ వ్యక్తి బైక్‌పై వచ్చి, పెరుగు ప్యాకెట్ కావాలని అడిగాడు. ఆమె పెరుగు ప్యాకెట్ ఇస్తున్నది. ఆ ఆగంతకుడు ఆమె మెడలోని బంగారపు పుస్తెల తాడును గుంజుకుని బైక్‌పై పరారయ్యాడు. నిర్ఘాంతపోయిన ఆమె.. తేరుకుని గట్టిగా కేకలు వేసింది. తన పుస్తెల తాడు విలువ రూ.2.50 లక్షలు ఉంటుందని బాధితురాలు తెలిపింది. చోరీ ప్రదేశాన్ని రెండో పట్టణ పోలీసులు పరిశీలించారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రార్ తనఖా చేయించుకొని 1). **కాలసాని వీరయ్య,** S/o : వెంకయ్య, **వయస్సు :** 48 సం॥లు, **నివాసం** : ఇ.నెం. 1-115/A, రాయమాదారం గ్రామం, ఏన్కూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : 1వ వార్డీవారు : కాలసాని వీరయ్య గారి వాటా విలువ రూ. 12,75,000/-లు, ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్. వైరా సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలో ఖమ్మం జిల్లా పరిషత్, ఏన్కూరు మండల పరిషత్, రాయమాదారం గ్రామ పంచాయితీలో చేరిన రాయమాదారం గ్రామ రెవిన్యూ రికార్డుకు చెందిన గృహ సహిత నివేశన స్థలము విస్తీర్ణం చ॥గ॥ 232.22లు ఇందుకు సరియగు చ॥మీ॥ 194.15, అందుగల ఇ.నెం. 1-115, అసెస్మెంట్ నెం. 141గా గల గృహము యొక్క ఆర్.సి.సి. నిర్మాణ వైశాల్యము చ॥అ॥ 1081.0లు. అట్టి గృహమునకు గల విద్యుత్ సరీస్సు మీటరు విద్యుత్ వగైరా ఫిట్టింగులతో గల గృహముయొక్క వార్షిక అద్దె విలువ రూ. 8000/-లు , గృహము యొక్క వయస్సు 10 సం॥లు, **డాక్యుమెంట్ నెం. 1043/2024** గల అట్టి గృహ సహిత నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు:** కాలసాని రాములు గారి గృహము, **పడమర :** గ్రామ పంచాయితీ రోడ్డు, **ఉత్తరం** : సత్తి సతీష్ గారి గృహము, **దక్షిణం** : పేరుగు గంగయ్య గారి గృహము.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మరిపెడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రార్ తనఖా చేయించుకొని **అజ్మీర శారద** W/o:**అజ్మీర కిషన్,** D/o: **ఇస్లావత్ సేవ వయస్సు** :41 సం॥లు, **నివాసం** : మల్లమ్మ కుంట తండ గ్రామం,చిల్లంచెర్ల,మరిపెడ మండలం, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ వారి పరిదిలో, తిరుమలాయపాలెం మండలం, మహ్మదాపురం గ్రామ రెవిన్యూ, ఇస్లావత్ తండ గ్రామపంచాయతీ పరిధిలోని, ఇస్లావత్ తండ గ్రామ కంఠం నందు గల ఇ.నెం. 2-4/1 (అసెస్మెంట్ నెం. 425) యొక్క స్థలము విస్తీర్ణం : 216.00 చ॥గ॥ లేక 180.57 చ॥మీ॥, అందులో నిర్మించబడిన R.C.C. Roof House యొక్క నిర్మాణ వైశాల్యం. 303.75 చ॥అ॥, A.C. Sheet Roof House యొక్క నిర్మాణ వైశాల్యం. 258.75 చ॥అ॥, **డాక్యుమెంట్ నెం. 1865/2024** గల అట్టి ఈ దాన సెటిల్‌మెంట్ దస్తావేజు స్థిరాస్తినకు సరిహద్దులు : **తూర్పు:** గ్రామ పంచాయితీ రోడ్డు, **పడమర :** ఇస్లావత్ దుబ్రో గారి గృహము, **ఉత్తరం** : ఇస్లావత్ రాము గారి ఖాళీ స్థలము, **దక్షిణం** : ఇస్లావత్ రాము గారి గృహము.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మరిపెడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రార్ తనఖా చేయించుకొని **జంపాల నాగమ్మ,** W/o: **రాములు (రేటు),** వయస్సు : 53 సం॥లు, వృత్తి : గృహిణి, **నివాసం** : 1-109/2, జామేడ గ్రామము, తిరుమలాయపాలెం మండలము, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలో, ఖమ్మం జిల్లా పరిషత్, తిరుమలాయపాలెం మండల పరిషత్, జామేడ గ్రామ పంచాయితీ పరిధిలో జామేడ రెవిన్యూ మరియు గ్రామ కంఠం నందు గల నివేశన స్థలము విస్తీర్ణము. చ॥గ॥ 458-54లు, ఇందుకు సరియగు చ॥మీ॥ 383-39లు, అందు గల అసెస్మెంట్ నెం. 195తో ఇ.నెం. 2-84గా గల గృహము మరియు టాయిలెట్స్‌తో సహా ఆర్.సి.సి. నిర్మాణ వైశాల్యము చ॥అ॥ 331-55లు. మరియు ఏ.సి.సి. నిర్మాణము వైశాల్యము చ॥అ॥ 336-55లు. **డాక్యుమెంట్ నెం. 2113/2024** గల అట్టి గృహసహిత నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు:** బి.వెంకన్న గారి ఖాళీ స్థలము, **పడమర :** గ్రామ పంచాయితీరోడ్డు & ఇతరుల ఖాళీ స్థలము, **ఉత్తరం** : గ్రామ పంచాయితీ రోడ్డు & కె.అయోద్య గారి ఖాళీ స్థలము. **దక్షిణం** : బి.వెంకన్న గారి ఖాళీ స్థలము.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

- పెసర, కంది, మొక్కజొన్న పంటల సాగు తగ్గే అవకాశం
- తిరుమలాయపాలెంలో ముమ్మరంగా 'వానకాలం' సాగు పనులు

పెరగనున్న పత్తి సాగు

తిరుమలాయపాలెం, జూన్ 14: తిరుమలాయపాలెంలో వానకాలం సీజన్ పనులు ఊపందుకున్నాయి. వారం రోజుల క్రితం కురిసిన వర్షాలకు నేల కొంచెం మెత్తబడడంతో మెట్ట పంటల కోసం రైతులు దుక్కులను సిద్ధం చేస్తున్నారు. తిరుమలాయపాలెం, పాపాయిగూడెం, పిండిప్రోలు, వెదుళ్లచెరువు, ఎర్రగడ్డ, కొక్కిరేణి గ్రామాల్లో ఇప్పటికే అచ్చులుతోలారు. కొన్నిచోట్ల విత్తనాలు కూడా విత్తుతున్నారు. తిరుమలాయపాలెం మండల భౌగోళిక విస్తీర్ణం 28,433 హెక్టార్లు. సాగు భూమి 13,941 హెక్టార్లు. నీళ్లు పారే భూమి 3,539 హెక్టార్లు, వర్షాధారంగా సాగయ్యే భూమి 10,402 హెక్టార్లు. మండలంలో సాధారణ వర్షపాతం 1,033 సెంటీమీటర్లు. పత్తి సాధారణ సాగు విస్తీర్ణం 7,004 హెక్టార్లు. అయితే, నిరుటికంటే ఈ ఏడాది ఎక్కువ విస్తీర్ణంలో పత్తి పంటను సాగు చేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. అదే సమయంలో పెసర, కంది, మొక్కజొన్న పంటల విస్తీర్ణం సాధారణం కంటే తగ్గే అవకాశాలు కన్పిస్తున్నాయి. మరో రెండు మూడు రోజుల్లో వర్షాలు కురిస్తే పత్తితోపాటు ఇతర మెట్ట పంటల సాగు పనులు మరింత ముమ్మరం కానున్నాయి.

పత్తి విత్తనాలు విత్తుతున్న మహిళా కూలీలు

పొడి దుక్కుల్లో విత్తనాలు విత్తొద్దు..

మండలంలో ఎక్కువ మంది రైతులు పొడి దుక్కుల్లోనే పత్తి విత్తనాలు విత్తుతున్నారు. విత్తాక మరికొద్ది రోజులపాటు వర్షాలు కురవకపోతే ఆ విత్తనాలు మొలకెత్తవు. అందుకని వర్షాలు కురిసి దుక్కులు పదునులోకి వచ్చే వరకూ వేచి ఉండాలి. దక్కులు తడిగా ఉన్నప్పుడే పత్తి విత్తనాలు విత్తాలి.
–సీతారామిరెడ్డి, ఏవో, తిరుమలాయపాలెం

'కరివేద' వేసేద్దాం..

- వరి వెదజల్లే పద్ధతిలో సాగుకు అన్నదాతల మొగ్గు
- ఆసక్తి చూపుతున్న పెనుబల్లి మండల రైతులు

కరివేద సాగు కోసం పొలంలో వడ్లు చల్లుతున్న రైతు

పెనుబల్లి, జూన్ 14 : చెరువులు, బావుల కింద దమ్ముకు సరిపడా నీరు అందుబాటులో లేని ప్రాంతాల్లో కరివేద(వెదజల్లే) పద్ధతిలో సాగు మెరుగైన ఫలితాలు ఇస్తోంది. ఈ పద్ధతిలో సీజన్ ఆరంభంలోనే పొడి దుక్కులు దున్నుకొని లేదా కల్టివేటర్‌తో మెత్తగా దున్ని రైతులు విత్తనాలను విత్తుకోవచ్చు. వరి సాగు చేసే రైతులు గతం కంటే ఎక్కువగా కరివేద సాగుపై ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుత వానకాలం సీజన్‌లో మండలంలోని పలు గ్రామాల్లో వరి మడుల్లో వడ్లు వెదజల్లేందుకు రైతులు ఏర్పాట్లు చేసుకున్నారు. డాల్వా పంట వేయని రైతులు ముఖ్యంగా వడ్లు ఎద పెట్టేందుకు ముందుగానే దుక్కులు దున్ని ఉంచుకోవడం, వారం రోజులుగా కురిసిన వర్షాలు, చిరుజల్లులతో భూమి అదును రావడంతో సాగులో నిమగ్నమయ్యారు. వరి పొలాలను కల్టివేటర్‌తో దున్ని భూమిని తేమ శాతం ఉండేంత వరకు చూసి వడ్లు చల్లుతున్నారు. వడ్లు చల్లిన పొలాన్ని పశువుల బారి నుంచి కాపాడుకునేందుకు చుట్టూ పకడ్బందీ ఏర్పాట్లు చేసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామాల్లో ట్రాక్టర్లపై రైతులు వడ్ల బస్తాలను పొలాల వద్దకు తరలిస్తూ బిజీబిజీగా ఉన్నారు.

సర్కారు స్కూళ్లలో సకల సదుపాయాలు

బడిబాట కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి

సత్తుపల్లి/ వేంసూరు, జూన్ 14: ప్రభుత్వ పాఠశాలల్లో సర్కారు అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తోందని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తోందని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర బడిబాట కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి మండలం రేగళ్లపాడు ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు ఆమె శుక్రవారం అక్షరాభ్యాసం చేయించారు. తొలుత చిన్నారులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందజేశారు. ఎంతోమంది రాములు తదితరులు పాల్గొన్నారు. అలాగే, వేంసూరు, మర్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన బడిబాట కార్యక్రమానికి కూడా ఎమ్మెల్యే రాగమయి హాజరై విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందజేశారు. ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు, కొణిజర్లలో.. కల్లూరు, కొణిజర్ల మండలాల్లో కూడా శుక్రవారం బడిబాట కార్యక్రమాలు కొనసాగాయి. కల్లూరు మండలం చండ్రుపట్ల అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో, కొణిజర్ల మండలం తనికెళ్ల జడ్పీహెచ్ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించారు.

చిన్నారికి అక్షరాభ్యాసం చేయిస్తున్న సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి

రూ.2.50 లక్షల నిషేధిత గుట్కాల పట్టివేత

గుట్కాలను స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

మధిర, జూన్ 14: పట్టణంలోని ఓ దుకాణంలో అక్రమంగా నిల్వ ఉంచిన నిషేధిత గుట్కాలను మధిర పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు పట్టణ ఎస్సై సంధ్య తన సిబ్బందితో కలిసి వెళ్లి ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో గల వేముల తిరుపతిరావుకు చెందిన కిరాణా షాపులో తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో అక్రమంగా బస్తాల్లో నిల్వ ఉంచిన గుట్కాలను గుర్తించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిషేధిత గుట్కాలను అక్రమంగా విక్రయించినా, తరలించినా చట్టపరంగా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కాగా, పట్టుబడిన గుట్కాల విలువ సుమారు రూ.2.50 లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ తనిఖీల్లో ఏఎస్సై లచ్చు, సిబ్బంది ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

సత్తుపల్లి టౌన్, జూన్ 14: విద్యుత్ లైన్ల మరమ్మతుల దృష్ట్యా సదాశివపాలెం 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 8:30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు సత్తుపల్లి పట్టణ ఏఈ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపురం, తుంబూరు, సదాశివపాలెం ఫీడర్ల పరిధిలోని గ్రామాల్లో ఆయా సమయాల్లో విద్యుత్ సరఫరాలకు అంతరాయం కలుగుతుందని అన్నారు.

ఇంటి పన్నులు చెల్లించాలి: కమిషనర్

సత్తుపల్లి టౌన్, జూన్14: సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధ భాగానికి సంబంధించిన ఇంటి పన్నులను ఆయా యజమానులు చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. ఈ నెల చివరి వరకు ఎటువంటి అపరాద రుసుము ఉండదని, ఆ తరువాత చెల్లించే వారికి అపరాద రుసుము ఉంటుందని వివరించారు. పట్టణ ప్రజలు తమ ఇంటి పన్నులను సంబంధిత బిల్ కలెక్టర్‌కు గానీ, ఆన్‌లైన్‌లో గానీ సకాలంలో చెల్లించి సత్తుపల్లి పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు.

ఐసెట్‌లో స్టేట్ టెన్త్ ర్యాంక్

ఖమ్మం ఎడ్యుకేషన్, జూన్ 14: ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన టీఎస్ ఐసెట్-24 ఫలితాలు శుక్రవారం వెలువడ్డాయి. ముదిగొండ మండలం చిరుమర్రికి చెందిన బుధారపు రవళి 140.94 మార్కులతో స్టేట్ టెన్త్ ర్యాంక్ సాధించింది.

17 నుంచి స్పాట్ కౌన్సెలింగ్

కొణిజర్ల, జూన్ 14: స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం ఈ నెల 17 నుంచి 23 వరకు స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయని ప్రిన్సిపాల్ మానస శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థినులు స్పాట్ కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని సూచించారు. అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, రెండు ఫొటోలు, ఆధార్‌కార్డు, టీజీయూజీసెట్ హాల్ టికెట్ లేదా ర్యాంకు కార్డులను తీసుకురావాలని, మరో రెండు జిరాక్స్ సెట్లు కూడా తీసుకురావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9491063083, 9640 947467 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

వివాహ కార్యానికి వెళ్తూ..

అనంత లోకాలకు..

కోటపర్తి లక్ష్మి(ఫైల్)

వేంసూరు, జూన్ 14: బంధువుల ఇంట్లో వివాహ కార్యానికి వెళ్తూ మార్గమాధ్యలో ఆటో అదుపు తప్పి పల్టీ కొట్టడంతో మహిళ మృతి చెందిన ఘటన మండలంలో శుక్రవారం చోటుచేసుకున్నది. ఎస్సై వీరప్రసాద్ కథనం ప్రకారం.. అర్సలపాడు గ్రామానికి చెందిన ఏడుగురు సత్తుపల్లి మండలం సిద్ధారం గ్రామానికి ఆటోలో వెళ్తున్నారు. భీమవరం వద్ద ఆటో రాయిని తప్పించబోయి పల్టీ కొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న కోటమర్తి లక్ష్మి (60) మృతిచెందింది. కంచపోగు గోపయ్యకు బలమైన గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

'ఉన్నతంగా చదివి దేశాభివృద్ధికి పాటుపడాలి'

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

వైరా టౌన్, జూన్ 14: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉన్నతంగా చదివి దేశాభివృద్ధికి పాటుపడాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ ఆకాంక్షించారు. వైరాలోని గుట్టబడి ప్రభుత్వ పాఠశాలలో ఐదో తరగతి చదివి గురుకుల పాఠశాలలో సీట్లు సాధించిన 41 మంది విద్యార్థులను శుక్రవారం వారు అభినందించి సన్మానించారు. పాఠశాలలో ర్యాంకులు సాధించేందుకు కృషి చేసిన హెచ్ఎం నాగబత్తిన భాస్కర్‌ను ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు గురుకుల ర్యాంకులు సాధించడం అభినందనీయమని అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ముళ్లపాటి సీతారాములు, నాగబత్తిని భాస్కర్, శ్రీనివాసచారి, గృహలక్ష్మి, రవి కుమార్, కే రాంబాబు దొడ్డా వరప్రసాద్, మాధవ రావు, నాగేశ్వరరావు, సైదమ్మ పాల్గొన్నారు.

19, 20 తేదీల్లో టీయూడబ్ల్యూజే మహాసభలు

సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు

ఖమ్మం, జూన్ 14: టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర మహాసభలు ఈ నెల 19, 20 తేదీల్లో ఖమ్మంలో జరుగుతాయని రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు నగునూరి శేఖర్, విరాహత్ అలి చెప్పారు. ఏర్పాట్లను వారు శుక్రవారం పరిశీలించారు. డీపీఆర్‌సీ భవనంలో విలేకరులతో మాట్లాడారు. జర్నలిస్టుల సమస్యలపై ఈ మహాసభలు చర్చించి, తీర్మానాలు చేస్తాయని చెప్పారు. మహాసభలను రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, విశిష్ట అతిథిగా మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, గౌరవ అతిథులుగా తమ సంఘం జాతీయ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు. ముగింపు సభలో ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొంటారని అన్నారు. రాష్ట్ర మహాసభలలోగోను ఆవిష్కరించారు. సమావేశంలో నాయకులు కె.రాంనారాయణ, వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, ఆవుల శ్రీనివాసరావు, కనకం సైదులు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని స్కూల్ బస్సులు సీజ్

సీజ్ చేసిన బస్సులను స్టేషన్‌కు తరలించిన ఎంవీఐ

బోనకల్లు, జూన్ 14: ప్రైవేటు పాఠశాలల బస్సులు రవాణా శాఖ నిబంధనలు పాటించకపోతే వాటిని సీజ్ చేస్తామని వైరా ఎంవీఐ వర ప్రసాద్ స్పష్టం చేశారు. బోనకల్లు మండలంలో ప్రైవేటు పాఠశాలల బస్సులను శుక్రవారం ఆయా స్కూళ్లకు వెళ్లి తనిఖీ చేశారు. సరైన ఫిట్‌నెస్ ట్యాక్స్ కట్టకపోవడం వల్ల రెండు బస్సులను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులను రవాణా చేసే స్కూల్ బస్సులు అన్ని అనుమతులూ తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. అనుమతులు లేకుండా, నిబంధనలు పాటించకుండా ఆయా బస్సుల ద్వారా విద్యార్థులను రవాణా చేయకూడదని స్పష్టం చేశారు. ఆయా స్కూళ్ల యాజమాన్యాలు తమ పాఠశాలల బస్సుల్లో బస్ ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్, పర్మిట్, డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్, ఫైర్‌సేఫ్టీ కిట్, ఫస్ట్ ఎయిడ్ కిట్లను తప్పనిసరిగా ఉంచాలని సూచించారు. అనంతరం సీజ్ చేసిన బస్సులను స్థానిక పోలీస్‌స్టేషన్‌కు త